ఫెడెక్స్‌లో డ్రగ్స్ సరఫరా అంటూ..

## లక్ష కాజేసిన సైబర్ నేరగాళ్లు

సిటీబ్యూరో, ఏప్రిల్ 8 (నమస్తే తెలంగాణ): తైవాన్ నుంచి ముంబైకి మీ పేరుతో ఫెడెక్స్ కొరియర్‌లో డ్రగ్స్ రవాణా అవుతున్నాయంటూ బెదిరించి.. ఓ మహిళ వద్ద నుంచి సైబర్ నేరగాళ్లు రూ.1.11 లక్షలు కాజేశారు. పోలీసుల కథనం ప్రకారం.. అధికారుల పేరుతో కాల్ చేసిన నేరగాళ్లు.. డ్రగ్స్ నీ పేరుతో వెళ్తున్నాయంటూ బయపెట్టారు. అరెస్ట్ చేస్తామంటూ బెదిరించారు. ఆ తరువాత విచారణ పేరుతో వీడియో కాల్‌లో బాధితురాలితో మాట్లాడారు. విచారణకు సహకరించకపోతే.. మీ పిల్లల పని చెబుతామంటూ సైబర్ నేరగాళ్లు బెదిరించారు. బ్యాంకు ఖాతాలో ఉన్న మొత్తంలో వెంటనే 98 శాతం పంపించాలని, గత వారానికి సంబంధించిన బ్యాంక్ స్టేట్‌మెంట్, ఆధార్, పాన్‌కార్డును కూడా వెంటనే పంపించాలంటూ హెచ్చరించారు. బాధితురాలు భయంతో నేరగాళ్లు సూచించిన బ్యాంకు ఖాతాకు రూ. 1.11 లక్షలు బదిలీ చేసింది. ఇదంతా మోసమని గుర్తించిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.



సైబర్‌నేరాల దర్యాప్తులో..

## భారత్ పోలీస్ వ్యవస్థ భేష్

రాచకొండ పోలీసుల శిక్షణలో సీపీ తరుణ్ జోష్

సిటీబ్యూరో, ఏప్రిల్ 8 (నమస్తే తెలంగాణ): సైబర్‌నేరాల దర్యాప్తులో ఎంతో అభివృద్ధి చెందిన యూరప్ దేశాల పోలీస్ వ్యవస్థ కంటే భారతదేశ పోలీసులు ఎక్కువ సమర్థవంతంగా పనిచేస్తున్నారని రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి అన్నారు. సైబర్‌నేరాల దర్యాప్తు, నమోదు చేయాల్సిన సెక్షన్లు, విచారణ పద్ధతులపై నేరేడ్‌మెట్‌లోని పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో స్టేషన్ హౌస్ అధికారులు, సైబర్ నేరాల దర్యాప్తు సిబ్బందికి సోమవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్‌నేరాలకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం సీపీ తరుణ్ జోషి మాట్లాడుతూ.. భవిష్యత్తులో ప్రధానంగా నేరాలు ఇంటర్‌నెట్ ఆధారంగానే జరుగుతాయని, వివిధ దేశాల మధ్య జరిగే యుద్ధాలు కూడా సైబర్‌దాడుల ద్వారానే జరుగుతాయన్నారు. సైబర్‌నేరాల విచారణ వేగవంతం చేయడానికి కావాల్సిన మెలుకువలు, అవగాహన కల్పించేందుకు మరిన్ని శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సైబర్‌నేరాల దర్యాప్తు అధికారులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నేషనల్ సైబర్ ఫోరెన్సిక్ లేబొరేటరీ సహాయాన్ని తీసుకోవచ్చని సూచించారు. సైబర్ భద్రతను పెంచడానికి నేషనల్ సైబర్ సెక్యూరిటీ పాలసీ ప్రకారం చేపడుతున్న చర్యల గూర్చి వివరించారు. సైబర్‌నేరాల దర్యాప్తునకు సంబంధించిన ఏజెన్సీలను మరింత బలోపేతం చేసేందుకు సైబర్‌క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్, 1930కు సైబర్ బాధితులు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. దేశ ప్రజలకు సైబర్ భద్రత అందించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం గత ఏడాది తీసుకొచ్చిన డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్- 2023 గూర్చి సీపీ వివరించారు. ఈ కార్యక్రమంలో సైబర్‌క్రైమ్స్ డీసీపీ చంద్రమోహన్, ఏసీపీలు వెంకటేశం, నరేందర్‌గౌడ్, రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

రూ. 37,84,918 లక్షల నగదు సీజ్

వివరాలను వెల్లడించిన సైబరాబాద్ ఎస్ఓటీ డీసీపీ శ్రీనివాస్

సిటీబ్యూరో, ఏప్రిల్ 8 (నమస్తే తెలంగాణ)/కొండాపూర్ : ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న గ్యాంగ్‌ను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి భారీ మొత్తంలో నగదును స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్ డీసీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సైబరాబాద్ ఎస్ఓటీ డీసీపీ శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు. ఢిల్లీ కేంద్రంగా రూపొందించిన పలు యాప్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో 40 మంది ఓ గ్రూప్‌గా ఏర్పడి, బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. విశ్వసనీయ సమాచారంతో రాజేంద్రనగర్ ఎస్ఓటీ బృందం, ఆర్‌సీపురం పోలీసులు జాయింట్ ఆపరేషన్‌తో ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వాహకులపై దాడిచేసి, అదుపులోకి తీసుకున్నారు. రామకృష్ణా గౌడ్(బుకీ), ఉపేందర్‌గౌడ్(బుకీ), తలారీ శ్రీనివాస్ (పంటర్)ను అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న సోను (ప్రధాన బుకీ), అంజి (పంటర్), చంద్రం (పంటర్), దొర (పంటర్) కోసం పోలీసులు గాలిస్తున్నారు. పట్టుబడిన నిందితుల వద్ద నుంచి రూ.18,50,000 నగదు, రూ. 18,34,918 బ్యాంక్ ఖాతాలోని మొత్తాన్ని సీజ్ చేసుకున్నారు.

## మహిళను వేధిస్తున్న అపార్టుమెంట్‌వాసులపై కేసు

మియాపూర్, ఏప్రిల్ 8: మహిళను వేధింపులకు గురిచేస్తున్న అపార్టుమెంట్ అసోసియేషన్ ప్రతినిధులపై సోమవారం కేసు నమోదైంది. మియాపూర్ ఇన్‌స్పెక్టర్ దుర్గారామలింగ ప్రసాద్ కథనం ప్రకారం.. మియాపూర్ కేఎస్ఆర్ టు గెదర్‌మెంట్స్ గేటెడ్ కమ్యూనిటీలో ఓ మహిళ.. తన బాబుతో కలిసి ఉంటున్నారు. అపార్టుమెంట్ స్థల యజమానుల్లో ఆమె ఒకరు. కాగా, సదరు అపార్టుమెంట్ సంఘం అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వసంత్‌రెడ్డి, కార్యదర్శి రాజ కొద్ది రోజులుగా ఆమెను వేధింపులకు గురి చేస్తున్నారు. ఆమె నివాసంలో పనిచేసే వారిని కూడా అపార్టుమెంట్‌లోకి రాకుండా అడ్డుపడుతున్నారు. కారు పార్కింగ్ విషయంలో కూడా మాటలతో ఆమెను వేధింపులకు గురి చేస్తున్నారు.

అసోసియేషన్ ప్రతినిధుల వేధింపులపై ఆమె ఈ నెల 6వ తేదీన మియాపూర్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## పెండ్లి పీటలెక్కాల్సినోడు కటకటాల్లోకి..

రూ.40 లక్షలు, కారు స్వాహా

నిందితుడి అరెస్టు

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 8: ఓ వ్యాపారి వద్ద నమ్మకంగా పనిచేస్తూ.. అతడినే బురిడీ కొట్టించి రూ.40 లక్షల నగదు, కారుతో ఓ యువకుడు ఉడాయించాడు. ఇటీవలే నిందితుడికి పెళ్లి నిశ్చితార్థమయ్యింది. చోరీ చేసిన నగదుతో పెండ్లి ఏర్పాట్లు చేసుకుంటున్నాడు. ఇంతలోనే పోలీసులు అరెస్టు చేశారు. నారాయణగూడ పీఎస్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ గిరిధర్ రావుల, సుల్తాన్ బజార్ ఏసీపీ ఎ.శంకర్, నారాయణగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, డీఐ నాగార్జున, డీఐ వెంకటేశ్ కలిసి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అత్తాపూర్‌కు చెందిన వినయ్ కుమార్ గుప్తా స్టీల్ వ్యాపారి. అతడి వద్ద రాజస్థాన్‌కు చెందిన విజయేందర్ సింగ్ (28) కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. వినయ్ కుమార్ రామంతాపూర్‌లో ఉన్న తన బంధువులను కలిసేందుకు కారులో బయలు దేరారు. బ్యాగ్‌లో రూ.40 లక్షల నగదును పెట్టి, ఆ నగదు బ్యాగును కారులోని వెనుక సీటుపై పెట్టిన వినయ్ కుమార్.. ముందు సీట్లో కూర్చున్నాడు. హైదర్‌గూడలోని నిలోఫర్ కేఫ్ వద్దకు వచ్చారు. అక్కడ వాటర్ బాటిల్ కోసం వినయ్ కుమార్ కారులో నుంచి దిగాడు. వాటర్ బాటిల్ తీసుకుని వచ్చే సరికి.. విజయేందర్ సింగ్, కారు కనిపించలేదు. కంగుతిన్న వినయ్‌కుమార్ వెంటనే డ్రైవర్‌కు ఫోన్ చేయగా.. ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా నిందితుడు లంగర్‌హౌస్ వద్ద ఉన్నట్టు గుర్తించి, అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి రూ. 20.70 లక్షల నగదు, 11 లక్షల విలువైన మహీంద్రా స్కార్పియో కారు, కియా సెల్టోస్ కారు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించారు.



నారాయణగూడ పీఎస్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఈస్ట్‌జోన్ డీసీపీ గిరిధర్ రావుల

## గ్యాస్ ఆటో, బైక్ ఢీకొని ఒకరి మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

కేసు నమోదు చేసుకున్న పోలీసులు

జవహర్‌నగర్, ఏప్రిల్ 8: ఆటో, బైక్ ఢీకొని ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్రగాయాలైన ఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. కాప్రా మండలం జమ్మిగడ్డ న్యూ విరాట్ నగర్ కాలనీలో గట్టేముక్కల గణేశాచారి(57), భార్య ధనలక్ష్మి, కుటుంబ సభ్యులు ఉంటున్నారు. ఆదివారం సాయంత్రం బీజేఆర్ నగర్ కాలనీ వద్ద బైక్‌పై ప్రయాణిస్తుండగా, ఎదురుగా వస్తున్న గ్యాస్ ఆటోట్రాలీ అతి వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో భార్యాభర్తలు ఇద్దరు రోడ్డుపై పడిపోయారు. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు దగ్గరలోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. తలతో పాటు కాళ్లకు పలు చోట్ల గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు సూచించారు. ఈఎస్ఐ దవాఖానకు తరలించాలన్నారు. చికిత్స పొందుతున్న గణేశాచారి అదే రోజు రాత్రి మృతి చెందాడని వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి భార్య ధనలక్ష్మి పరిస్థితి కూడా విషమంగా ఉందని తెలిపారు. రోడ్డు ప్రమాదానికి కారకుడైన గ్యాస్ ఆటో ట్రాలీ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని మృతుడి కుమారుడు శేఖర్ చారి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఇంట్లోకి చొరబడి.. పుస్తెల తాడు అపహరణ

మేడ్చల్, ఏప్రిల్ 8 : తెల్లవారు జామున ఇంట్లోకి చొరబడిన దుండగుడు ఓ మహిళ మెడలో నుంచి బంగారు పుస్తెల తాడును తెంచుకొని పారిపోయాడు. దుండగుడితో ప్రతిఘటించడంతో బాధితురాలికి గాయాలు కూడా అయ్యాయి. ఈ ఘటన సోమవారం తెల్లవారుజామున మేడ్చల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. అత్వెల్లిలో ఉన్న ఎస్ఎల్ఆర్ వెంచర్‌లో దయానంద్ కుటుంబం ఉంటుంది. సోమవారం తెల్లవారు జామున అతడు పాల ప్యాకెట్ కోసం దుకాణం వెళ్లాడు. ఆ సమయంలో మంకీ క్యాప్ ధరించి ఉన్న ఓ దుండగుడు గోడ దూకి ఇంట్లోకి ప్రవేశించాడు. దుండగుడు ఇంట్లో ఉన్న మహామాయకు కత్తి చూపించి, ఆమె మెడలో ఉన్న పుస్తెల తాడును తెంచే ప్రయత్నం చేశాడు.

ఆమె బిగ్గరగా అరవడంతో ఇంటి ఆవరణంలో ఉన్న ఆమె అత్త రావడంతో దుండగుడు ఐదు గ్రాముల పుస్తెలు, ఒక గ్రాము గుండ్లు లాక్కొని పారిపోయాడు. ఈ ఘటనలో బాధితురాలి చేతికి గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో కలిసి పోలీసులు వచ్చారు. సీసీ కెమెరా ఫుటేజీని పోలీసులు సేకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగులతో నష్టాలు

బండ్లగూడలో కుటుంబం ఆత్మహత్య

బండ్లగూడ, ఏప్రిల్ 8: ఆన్‌లైన్ బెట్టింగులతో అప్పుల పాలై ఒక కుటుంబమంతా ఆత్మహత్య చేసుకున్నది. రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. బండ్లగూడ సన్‌సిటీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఆనంద్, భార్య ఇందిర, మూడేళ్ల కుమారుడితో కలిసి ఉంటున్నాడు. కాగా, ఆనంద్ గత కొన్ని రోజులుగా ఇంట్లోనే ఉంటున్నాడు. ఆర్థిక లావాదేవీల విషయమై పదిహేను రోజుల కిందట ఇంట్లో గొడవ జరుగగా.. వారి బంధువులు వచ్చి నచ్చజెప్పారు. అయితే, సోమవారం మధ్యాహ్నం కుమారుడికి విషం తినిపించి, వారు కూడా అదే విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఏసీపీ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ నాగేంద్రబాబు, ఎస్సై రమేశ్‌లు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కాగా, ఆనంద్ ఆన్‌లైన్ బెట్టింగులకు పాల్పడుతూ.. అప్పుల ఊబిలో కూరుకుపోవడమే ఈ ఆత్మహత్యకు కారణమని తెలుస్తున్నది.

## ముమ్మరంగా తనిఖీలు

రూ. 12.69 కోట్ల నగదు సీజ్

సిటీబ్యూరో, ఏప్రిల్ 8 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఇప్పటి వరకు రూ.12.69 కోట్ల మేర నగదును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. రూ. కోటి 85 లక్షల విలువజేసే ఇతర వస్తువులు, రూ.19,767 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు కమిషనర్ తెలిపారు. 144 కేసులు నమోదు చేసి, 138 మందిని అరెస్టు చేసినట్టు పేర్కొన్నారు. ఇతర వస్తువులపై 288 ఫిర్యాదులు రాగా.. పరిశీలించి పరిష్కరించామన్నారు. 189 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారని, 2421 లైసెన్స్ ఆయుధాలను కూడా డిపాజిట్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. తాజాగా.. గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.7.30 లక్షల నగదు సీజ్ చేసినట్లు కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో.. ఇంజినీరింగ్ విద్యార్థి దుర్మరణం



కీసర, ఏప్రిల్ 8: కీసర పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి చెందాడు. కీసర పోలీసుల కథనం ప్రకారం.. నిజామాబాద్ జిల్లాకు చెందిన అనిరుద్ మేడ్చల్ మండలంలోని సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. సోమవారం ఉదయం అతడు కీసర నుంచి మేడ్చల్ వైపు బుల్లెట్ వాహనంపై వెళ్తున్నాడు. కుందన్‌పల్లి చౌరస్తా ప్రాంతంలో డీసీఎం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అనిరుద్ తల పగిలి మృతి చెందాడు. బాటసారులు గమనించి కీసర పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. తలకు హెల్మెట్ ధరించి ఉంటే.. బతికే వాడని పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

## ప్రణీత్‌రావు బెయిల్‌పై 10న వాదనలు

నాంపల్లి కోర్టులు, ఏప్రిల్ 8 (నమస్తే తెలంగాణ): స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు తరపున దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై వాదనలు ఈనెల 10వ తేదీకి వాయిదా వేస్తూ 14వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. బెయిల్ మంజూరు చేయవద్దంటూ అధికారుల తరపున పీపీ కౌంటర్ దాఖలు చేశారు. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో బెయిల్ మంజూరు చేయరాదని, సాక్ష్యాధారాలను తారుమారు చేసే అవకాశం ఉంటుందని కౌంటర్ పిటిషన్‌లో పేర్కొన్నారు. అలాగే, భుజంగరావు తరపున కూడా బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేశారు. కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు పీపీని ఆదేశించింది. రాధాకిషన్‌రావు పోలీసు కస్టడీలో వెల్లడయ్యే వివరాల ఆధారంగా మరిన్ని అరెస్టులు ఉంటాయని అధికారులు తెలిపారు.

## రూంమేట్ వంట చేయలేదని..

జీడిమెట్ల, ఏప్రిల్ 8: వంట చేయలేదని తోటి స్నేహితుడిని కిరాతకంగా హత్య చేసి పరారైన నిందితులను జీడిమెట్ల పోలీసులు సోమవారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన హన్సరామ్ (38), సందీప్ కుమార్, సోను స్నేహితులు. ఈ ముగ్గురు కలిసి నగరానికి వలసొచ్చి అయోధ్యనగర్‌లోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటూ, గ్రానైట్‌లో పని చేస్తున్నారు. ఈ నెల నాల్గో తేదీన పనులు ముగించుకొని సాయంత్రం ఇంటికి వచ్చిన సందీప్‌కుమార్, సోనుకు హన్సరామ్ పడుకొని కనిపించాడు. వంట చేయలేదని అతడిని ప్రశ్నించగా.. సమాధానం చెప్పకపోవడంతో కోపోద్రిక్తులైన ఇద్దరు హన్సరామ్‌పై దాడిచేసి హత్య చేశారు. ఆ తర్వాత అక్కడి నుంచి పరారయ్యారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు సోమవారం నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

## రైలెక్కుతూ.. కిందపడి

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 8: రైలు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కిందపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. సికింద్రాబాద్ రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. అడ్డగుట్ట నివాసి శివ (45) కూలీ. ఆదివారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో కదులుతున్న ఫలక్‌నూమా ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడి, గాయాలతో మృతి చెందాడు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.


## జీవితంపై విరక్తి చెంది..

మద్యానికి బానిసై, జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సికింద్రాబాద్ రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. బొల్లారం బజార్ ప్రాంతానికి చెందిన ప్రభాకర్ (41) కూలీ. మద్యానికి బానిసయ్యాడు. జీవితంపై విరక్తి చెందిన అతడు బొల్లారం బజార్ రైల్వే స్టేషన్‌లో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసిన పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

## క్రికెట్ ఆడుతూ.. గుండెపోటుతో మృతి



కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 8 : మైదానంలోకి వెళ్లి ఆడుకుంటున్న ఓ విద్యార్థి గుండెపోటుతో మృతి చెందాడు. ఈ ఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ నివాసి భవానీ శ్రీనివాస్ (20) నగరంలోని ఓ కళాశాలలో చదువుకుంటున్నాడు. అతడికి చిన్నప్పుడే గుండెలో రంధ్రం గుర్తించి చికిత్స చేయించారు. ఇప్పటికీ రెండుసార్లు గుండెకు సర్జరీ జరిగింది. ఆదివారం ఇంటికి సమీపంలో ఉన్న గ్రౌండ్‌లో క్రికెట్ ఆడేందుకు వెళ్లిన అతడు కింద పడిపోయాడు. అతడిని వెంటనే మెడికోవర్ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PACKERS & MOVERS**


★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

**PEST CONTROL**



★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-327882

**MEANS OLD AGE HOME**



★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

**PLOT FOR SALE**



★న్యూ గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్‌హౌస్ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే @ నార్కెట్‌పల్లి దగ్గర ఆహ్లాదకరమైన వాతావరణంలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, గోశాల సౌకర్యంతోపాటు ఎర్రచందనం, పండ్లమొక్కలు మరియు ఆర్గానిక్ కూరగాయలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్స్ కలవు. గజం: 2,199/-. సంప్ర: 9666695886. NT-327994

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ||లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328320

★ఇప్పుడే ఇల్లు కట్టుకుని ఉండే విధంగా లేదా రెంటుకు ఇచ్చుకునే అవకాశం All Devps.తో, బ్యాంకు లోన్‌తో, తక్కువ ధరలో ప్లాట్లు కలవు. ఉగాది పర్వదినం సందర్భంగా మొదటి 5 మందికి Kg. వెండి ఉచితం. సంప్ర: 6309771255. NT-328115

★GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

★హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-340412

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-311878

**HMDA PLOTS**

★వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA Rs. 14,000/-, వంగపల్లిలో DTCP Resorts సౌకర్యంతో Rs. 11,000/-, జనగాంలో DTCP 6,000/-. స్పాట్ రిజిస్ట్రేషన్. 8464919899. NT-340401

**PLOT FOR BUY/SALE**


★పెద్దఅంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్టు, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేర, సింగరేణి కాలనీలో ప్లాట్లు కొనబడును/అమ్మబడును. No Brokers. 9553973999/6303049720. NT-311971

**FLAT FOR SALE**



★Kukatpally Pragathi Nagar 2BHK Flats 50 Lakhs, 3BHK Flats 66 Lakhs, Occup: 25 Months Villas Dundigal ORR Exit 5. Rs. 1.20 Crores. Kamkole Sadashivpet Lemon Tree Resorts DTCP RERA Plots Bank Loans. Wanted Marketing Associates, Teams, Commission basis. Contact: 7416613247. NT-327857

**WANTED**



★కోఠిలోగల టిఫిన్ సెంటర్‌లో పని చేయుటకు హౌస్‌కీపింగ్ M/F కావలెను. సైదాబాద్, సాగర్ రింగ్ రోడ్, హయత్ నగర్‌లో ఆయాలు, వార్డు బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, కొత్తపేటలో పేషెంట్ కేర్ కావలెను. 8374963797. NT-340413

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు రూ. 25,000/- సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-00230

★జూబ్లీహిల్స్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. నెలకు జీతం: 20,000/-. మంచి పొడవు, పర్సనాలిటీ, 10వ తరగతి పాసై, అనుభవజ్ఞులైన గార్డులు కావలెను. సెల్: 9346172927, 8919606707. NT-97071

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు Executives (M) Insurance Agents, రిటైర్డ్ ఎంప్లాయిస్, హౌస్‌వైఫ్స్ Any Business Persons, Students, Agents (పార్ట్/ఫుల్ టైమ్) కావలెను. Fixed Salaries, Commissions, Incentives & Foreign Trips. Ph: 7355469999 / 8143111155. NT-1215

**CHANGE OF NAME**

★I, GUNNAMPALLI ABHINAV SAI, S/o. Gunnampalli Ganesh Kumar, R/o. H.No. 2-31/2, Taranagar, Opp: Pochamma Temple, Serlingampally, Rangareddy, Hyderabad. Changed My Name as GUNNAMPALLI ABHINAVA SAI to GUNNAMPALLI ABHINAV SAI for all future purpose. NT-Jella

**CHANGE OF NAME**

★I, VIPUL KUMAR, S/o. Manohar Jain, R/o. 10-2-152, 10-2-153 & 10-2-153/1, Plot No. 45, Flat No. 201, 2nd Floor, Road No. 2, Ashwini Colony, Hyderabad, TS-026. Change My Name "VIPUL KUMAR JAIN". NT-PB

★I, MANOHAR, S/o. Phoolchand Ji Jain, R/o. 10-2-152, 10-2-153 & 10-2-153/1, Plot No. 45, Flat No. 201, 2nd Floor, Road No. 2, Ashwini Colony, Hyderabad, TS-026. Change My Name "MANOHAR JAIN". NT-PB

★I, RAKUR GOVANRDHAN SINGH (Old Name), S/o. Narsingh Ban Singh, R/o. H.No. 2-6, Veldhanda Mandalam, Veldanda, Mahabubnagar-509 360. I have Changed My Name to TAKUR GOVARDHAN SINGH (New Name) forever. NT-328971

★I, NALLAVOLLU VAJRAM REDDY, S/o. N.Narsimha Reddy, R/o. H.No. 1-14, Pendyal Village, Maheshwaram Mandal, R.R. Dist. My Wife Surname was wrongly entered in My Passport No. H2722985 as NALLAVOLLA SWATHI. My Wife correct & actual Name is "NALLAVOLLU SWATHI W/o. Vajram Reddy". NT-328971

★I, NALLAVOLLU VAJRAM REDDY, S/o. N.Narsimha Reddy, R/o. H.No. 1-14, Pendyal Village, Maheshwaram Mandal, R.R. Dist. My Surname was wrongly entered in My Passport No. H2722985 as NALLAVOLLA VAJRAM REDDY. My correct & actual Name is "NALLAVOLLU VAJRAM REDDY". NT-328971

**LEASE**

★G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205